క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేసేందుకు అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపి సూచించారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. స్థానిక కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, ఇంగ్లీష్, ఎకానామిక్స్, హిస్టరీ విభాగాల్లో ఒకొక్కటి చొప్పున అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆయా సబ్జెక్ట్‌లలో 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే 50 శాతం మార్కులు ఉండాలని, పీహెచ్‌డీ, నెట్/సెట్ కలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 9వ తేదీలోపు సత్తుపల్లిలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలలో దరఖాస్తు అందించాలన్నారు.

డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు..

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్(మహిళ) పోస్టుకు దరఖాస్తులు చేసుకోవాలని శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ టి.సంగీత ఓ ప్రకటనలో కోరారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి డిగ్రీ, కంప్యూటర్ పీజీడీసీఏ అర్హత ఉండాలన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 6గంటలలోపు స్థానిక మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో సమర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

లడ్డూ.. రూ.2.లక్షలు

మణుగూరురూరల్: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను శనివారం వేలం వేశారు. పోటాపోటీగా సాగిన ఈ వేలంలో శ్రీశ్రీలక్ష్మీ శ్రీనివాస జ్యూలయరీ అధినేత దుగ్గి సతీష్‌కుమార్ రూ.2.03,116లకు దక్కించుకున్నారు. అలాగే చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను దండా రాధాకృష్ణ, కలశాన్ని దోసపాటి నాగేశ్వరరావు వేలంపాటలో దక్కించుకున్నారు.

రూ.62 వేలు..

ములకలపల్లి: ములకలపల్లిలో గణేషుని లడ్డూ ధర రూ.62 వేలు పలికింది. రాజుపేట గ్రామంలో వేలంపాట నిర్వహించగా, గ్రామానికి చెందిన తుమ్మలపల్లి శేషగిరి అత్యధిక మొత్తం చెల్లించి, 51 కిలోల ఈ లడ్డూను దక్కించుకున్నారు.

పాలాభిషేకం..

చర్ల: జీఎస్టీ తగ్గించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చర్లలో శనివారం బీజేపీ కార్యాలయంలో ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. దేశ ప్రజలకు ఇది ప్రధాని మోదీ ఇస్తున్న దసరా కానుక అని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నూపా రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరి రమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబా పాహీం, నాయకులు గుంజి వెంకట్రావు, ఇర్పా సుబ్బారావు, కుప్పా మాధవరావు, ముత్తారపు శ్రీనివాసాచారి, సరియం ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి

దమ్మపేట: గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులు శనివారం దమ్మపేటలో ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఎంపీడీఓ రవీంద్రా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ నాయకులు బెజవాడ రాము, గొర్రెపాటి బసవయ్య, ప్రభాకర్, భాస్కరరావు, ముత్యాలరావు, రాంబాబు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి

ములకలపల్లి: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండలకమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల గుర్తింపులో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, గోపగాని లక్ష్మీనర్సయ్య, బైరు ప్రసాద్, మోడే రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జివ్వాజికి నివాళి

గుండాల: తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి జవ్వాజి లక్ష్మీనారాయణ 7వ వర్ధంతి సభను శనివారం గుండాలలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి సంఘ, ఎన్డీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వజ్జ ఎర్రయ్య అధ్యక్షతన జరిగిన సభలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్యలు మాట్లాడారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంపిడి వెంకటేశ్వర్లు, ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ పాయం సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుబ్బాకుల శ్రావన్, ఉపాధ్యక్షుడు కన్నయ్య, ఎన్డీ రాష్ట్ర నాయకలు ఆవునూరి మధు, మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, మాజీ సర్పంచ్ సీతారాములు పాల్గొన్నారు.

మువ్వా జన్మదిన వేడుకలు

దమ్మపేట: రాష్ట్ర నీటి పారుదల శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు జన్మదిన వేడుకలను మండల కేంద్రం, దమ్మపేటలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. దమ్మపేటలో వైఎస్సార్ విగ్రహం వద్ద కేకును కట్ చేశారు.

గంగమ్మ ఒడికి గణనాథులు


రాజాధిరాజ రూపంలోని వినాయకుడి విగ్రహం


ఘాట్ వద్ద సిద్ధంగా ఉన్న విగ్రహాలు

- గోదావరిలో వేయికి పైగా ప్రతిమల నిమజ్జనం
- అధికారుల ముందస్తు చర్యలతో ప్రశాంతంగా కార్యక్రమం

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గోదావరి నదిలో వినాయక ప్రతిమల నిమజ్జనం ప్రశాంతంగా జరుగుతోంది. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన దాదాపు 1185 పెద్ద విగ్రహాలను శనివారం రాత్రి వరకు నిమజ్జనం చేశారు. ఇక దాదాపు వేయి వరకు చిన్న విగ్రహాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. గోదావరి వరద ఉధృతితో ఈఏడాది భక్తులను స్నానాలకు కూడా అనుమతించలేదు. దీంతో గ్రామ పంచాయతీ అధికారులు కరకట్ట వద్ద షవర్ ఏర్పాటు చేయగా, భక్తులు అక్కడే స్నానమాచరించారు.

ముందస్తు ప్రణాళికతో..

ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎక్కడా అంతరాయం ఏర్పడకుండా రూట్ మ్యాప్ సిద్ధం చేయడంతో నిమజ్జనం సజావుగా సాగుతోంది. కాగా, ఆదివారం చంద్రగ్రహణం కారణంగా విగ్రహాలు వచ్చే అవకాశం లేదని, సోమవారం కూడా నిమజ్జనాలు కొనసాగుతుందని చెబుతున్నారు. కాగా, వలంటీర్లు ఎప్పటికప్పుడు వచ్చిన విగ్రహాలను నాలుగు క్రేన్ల ద్వారా లాంచీల్లోకి ఎక్కించి నిమజ్జనం చేస్తున్నారు. గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పడుతున్న క్రమంలో ర్యాంప్ వద్ద ఐటీసీ నుంచి తెప్పించిన నల్ల మొరం వేయడంతో జాప్యం జరగడం లేదు.


క్రేన్ ద్వారా లాంచీలోకి తరలిస్తున్న ప్రతిమ


కరకట్ట పైనుంచి నిమజ్జనాన్ని తిలకిస్తున్న భక్తులు

20 ఏళ్ల నుంచి ఇక్కడే నిమజ్జనం..



మేము 20 ఏళ్లుగా మా కాలనీలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అప్పటినుంచి ప్రతీసారి భద్రాచలం గోదావరిలోనే నిమజ్జనం చేస్తున్నాం. ఈ ఏడాది నిమజ్జనం త్వరగా పూర్తయింది. ఇక్కడ ఏర్పాట్లు కూడా బాగున్నాయి.

– సాయి ప్రకాష్, దత్త సాయి మందిరం, కొత్తగూడెం

ఆటంకం కలగనివ్వలేదు..



భద్రాచలం వద్ద నిమజ్జనంలో ఆటంకం కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవడం కలిసొచ్చింది. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తీసుకున్న చర్యలు ఫలితాన్ని ఇచ్చాయి. ముందస్తు ఏర్పాట్లు, భక్తుల సహకారంతో ప్రశాంతంగా సాగుతోంది.

– విక్రాంత్ కుమార్ సింగ్, ఏఎస్పీ, భద్రాచలం

వాడవాడలా గణపతి విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జనాలు

గణపతి విగ్రహాల శోభాయాత్ర శనివారం వీధివీధినా ఘనంగా జరిగింది. మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, భాజా భజంత్రీల నడుమ యాత్రలు కొనసాగగా.. భక్తులు గణపతి బప్పా మోరియా అంటూ జయజయధ్వానాలు చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని పూజలు చేయగా.. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆపై ఆయా చెరువులు, మేజర్ కాలువల్లో గణేషుడి నిమజ్జనాలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


అశ్వారావుపేటరూరల్: శ్రీలక్ష్మీ గణపతి ఆలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఊరేగింపు వాహనం


దుమ్ముగూడెం: లక్ష్మీనగరంలో జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో పట్టుకుని స్టెప్పులేస్తున్న యువత


చర్ల: బస్టాండ్ సెంటర్‌లో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహ శోభాయాత్రలో ఎమ్మెల్యే తెల్లం..


భద్రాచలంటౌన్: శోభాయాత్ర నిర్వహిస్తున్న శివానంద ఆశ్రమం బాధ్యులు


చర్ల: శోభాయాత్రను ప్రారంభిస్తున్న అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య


మణుగూరురూరల్: అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు


ములకలపల్లి: బాలాజీ యూత్ ఆధ్వర్యంలో కేరళ కళాకారుల ప్రదర్శన

సింగరేణి ఆధ్వర్యంలో వైద్యశిబిరం

చండ్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పర్యావరణ అనుమతుల్లో భాగంగా ప్రధాన ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. షుగర్, బీపీ, గుండె సంబంధించిన వ్యాధులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ లలిత, స్టాఫ్‌నర్స్ రెహాన, కోల్‌మైన్ సంక్షేమాధికారి ఎండి.ఖలీల్‌అహ్మద్, ఫిట్ సెక్రటరీ ఎంఆర్‌కే ప్రసాద్, గోపుకుమార్, పంచాయతీ సెక్రటరీ శివ పాల్గొన్నారు.


వైద్యశిబిరంలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ లలిత

సొంత ఖర్చులతో పైపుల ఏర్పాటు


డ్రెయినేజీకి మరమ్మతులు చేపట్టి, పైపులు అమరుస్తున్న దృశ్యం

మణుగూరుటౌన్: మురుగునీరు పారే పైపులు ధ్వంసమై నీరు పారక దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతుండడం.. అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో ఓ వ్యక్తి తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించేందుకు ముందుకొచ్చాడు. రాజీవ్‌గాంధీనగర్ టేకు చెట్ల బజారులో మురుగుపారే పైపులు ధ్వంసమయ్యాయి. దీంతో స్థానిక బీసీ సంఘం నాయకుడు గురజాల గోపి రూ.11 వేలతో రెండు సిమెంట్ పైపులు తెప్పించారు. శనివారం పంచాయతీ సిబ్బంది చేత ధ్వంసమైన పైపుల స్థానంలో కొత్త పైపులు వేయించి మురుగునీరు పారేలా పూడికతీత తీయించారు. సందర్భంగా స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రేణుక అక్షర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


శంకర్‌రావును సన్మానిస్తున్న విద్యార్థులు

అశ్వాపురం: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మండల పరిధిలోని నెల్లిపాకబంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌ను శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

దుమ్ముగూడెం: మండలంలోని వైట్‌నాగరం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కారంపూడి దశంబాబు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవగా.. శనివారం ఆయనను పలువురు అభినందించారు. వారిలో దుమ్ముగూడెం మండల విద్యాశాఖ అధికారి సున్నం సమ్మయ్య, దుమ్ముగూడెం జెడ్పీహెచ్‌ఎస్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఏవీ రామారావు, నరసాపురం జెడ్పీహెచ్‌ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాస రావు ఉన్నారు.

సింగరేణి అధికారికి వీడ్కోలు

మణుగూరురూరల్: పీకేఓసీ ప్రాజెక్ట్ అధికారిగా, సింగరేణి అధికారుల సంఘం అధ్యక్షుడిగా, పీవీ కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్‌గా తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ అందించిన సేవలు ప్రశంసనీయమని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. శనివారం జీఎం చాంబర్‌లో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఏరియాలో ఉత్పత్తి లక్ష్య సాధనలో లక్ష్మీపతిగౌడ్ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాసచారి, వీరభద్రరావు, రమేశ్, శ్రీనివాస్, ఏవీవీ వెంకట్రావ్, మదన్ నాయక్, శివ ప్రసాద్, అనురాధ, జ్యోతిర్మయి, నాగరమేశ్, మధుసూదన్, రామకృష్ణ, నర్సింహారావు తదితరులు ఉన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

పీకేఓసీలో సుదీర్ఘకాలం పీవోగా పనిచేసి కొత్తగూడెం కార్పొరేట్ ఎస్టేట్ హెచ్‌ఓడీగా పదోన్నతిపై వెళ్తున్న లక్ష్మీపతిగౌడ్‌కు శనివారం ఐఎన్‌టీయూసీ తరుపున ఘనంగా వీడ్కోలు పలికారు. ఆయన చాంబర్‌లో ఐఎన్‌టీయూసీ సీనియర్ సెంట్రల్ ఉపాధ్యక్షుడు త్యాగరాజన్ మాట్లాడుతూ.. ఆయప అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మణుగూరు బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, బ్రాంచి కార్యదర్శి గట్టయ్య, నాయుడు, అబ్దుల్ రవూఫ్, శ్రీనివాస్, అన్ని గనులు, విభాగాల ఫిట్ కార్యదర్శులు, వర్క్‌మెన్, ఇన్‌స్పెక్టర్లు, జాయింట్ సెక్రటరీలు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.


లక్ష్మీపతి గౌడ్‌ను సన్మానిస్తున్న ఏరియా అధికారులు

తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదే..

అశ్వాపురం: తల్లిదండ్రుల తర్వాతి స్థానం గురువులదే అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన నెల్లిపాక బంజర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం.శంకర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ వీరస్వామి, సీఐ అశోక్‌రెడ్డి, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చండ్రుగొండ: మండలకేంద్రం చండ్రుగొండలోని ప్రతిభ విద్యాలయంలో శనివారం గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాల కరస్పాండెంట్ యండి.ఖాజాహుసేన్, ప్రిన్స్‌పాల్ పర్వీన్, ఉపాధ్యాయులు అరుణ, ప్రియాంక, షబాన, రమణ, కీర్తి, బషీర్ పాల్గొన్నారు.

'కౌ' లిఫ్టర్ వితరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు స్థానిక పశు వైద్యశాలకు కౌ లిఫ్టర్ అందించారు. దీనిని శనివారం జిల్లా పశు వైద్యాధికారి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. కళాశాలలో 1982 ఇంటర్ బ్యాచ్ విద్యార్థులు సుమారు రూ.40 వేల విలువైన పశువులను పరీక్షించి కౌ లిఫ్టర్‌ను అందించారు. పూర్వ విద్యార్థులు మావూల్లయ్య, చాలవాది శ్రీనివాస్, మణికంఠ, రమణ పాల్గొన్నారు.

సమస్యను పరిష్కరిస్తాం..

దుమ్ముగూడెం: మండలంలోని పర్ణశాల నీటి శుద్ధి కేంద్రం వద్ద పెండింగ్ వేతనాల కోసం ధర్నా చేస్తున్న మిషన్ భగీరథ కార్మికుల వేతన సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని మిషన్ భగీరథ ఏఈ జాన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి నీటి సరఫరా పునఃప్రారంభించబడేందుకు చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు.

జయప్రదం చేయండి

గుండాల: కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ స్కీమ్ వర్కర్లను పర్మినెంట్ చేసి, కనీస వేతనం నెలకు రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. 7న హైదరాబాద్‌లో జరిగే ఇఫ్టూ రాష్ట్ర సదస్సును కార్మికులు జయప్రదం చేయాలని ఆ సంఘం గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం గుండాల మండల కేంద్రంలో పోస్టర్ల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘం జిల్లా నాయకుడు గడ్డం నాగేష్, తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ-మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు చింత నరసయ్య కార్మికులు పాల్గొన్నారు.

ఓటరు ముసాయిదా జాబితా విడుదల

అశ్వారావుపేటరూరల్: ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ముసాయిదా జాబితాను శనివారం ఎంపీడీఓ అప్పారావు విడుదల చేశారు. ఈ మేరకు జాబితాను స్థానిక కార్యాలయంలోని నోటీస్ బోర్డులో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. అశ్వారావుపేట మండలంలో మొత్తం 11 ఎంపీటీసీ స్థానాలు ఖరారు అయ్యాయని, 60 పోలింగ్ కేంద్రాలను కేటాయించామని తెలిపారు. వీటి పరిధిలో మొత్తం 30,691 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. తుది జాబితాను ఈ నెల 9వ తేదీన విడుదల చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

ములకలపల్లి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓటరు ముసాయిదా జాబితాను ఎంపీడీఓ రామారావు ప్రకటించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం లిస్ట్‌ను అంటించారు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. 10 ఎంపీటీసీ, ఒక్క జెడ్పీటీసీ స్థానానికి 59 పోలీంగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండలవ్యాప్తంగా 28,308 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలను చర్చించేందుకు రేపు అఖిల పక్ష పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మణుగూరురూరల్: గ్రామపంచాయతీల వారీగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ముసాయిదా ఓటర్ల జాబితాను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ టి.శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలను మండల ప్రజాపరిషత్ కార్యాలయంతో పాటు మండలంలోని 14 గ్రామ పంచాయితీ కార్యాలయాల నోటీస్ బోర్డులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 8వ తేదీ వరకు రాతపూర్వకంగా సమర్పించాలని సూచించారు. అనంతరం ఈ నెల 9వ తేదీన అభ్యంతరాల పరిష్కారం, 10వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

దమ్మపేట: ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ముసాయిదా ఫోటో జాబితా, పోలింగ్ కేంద్రాలపై చర్చించడానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మండల స్థాయి నాయకులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రవీంద్రా రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీల ఎన్నికల ముసాయిదా జాబితా, పోలింగ్ బూత్‌ల వివరాలను కార్యాలయం నోటీస్ బోర్డులో ప్రదర్శించినట్లు తెలిపారు.

రహదారులకు మరమ్మతు చేయించాలి

చర్ల: భద్రాచలం నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదార్లకు వెంటనే మరమత్తులు చేయించాలని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్ డిమాండ్ చేశారు. శనివారం చర్ల మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న రహదార్లను ఆయన స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. గుంపెన్నగూడెంలోని ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిపై లారీ దిగబడి రాకపోకలకు ఇబ్బందులు ఎదురైన ప్రాంతాన్ని పరిశీలించారు. వెంటనే రహదార్లకు మరమత్తులు చేపట్టాలని ఆందోళన నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కొండా కౌశిక్, నాయకులు చెన్నం మోహన్‌రావు, బాషా, చెన్నం పవన్‌కుమార్, గుర్రాల విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పొదెం పరామర్శ

చర్ల: మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలు కుటుంబాల వారిని శనివారం తెలంగాణా రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య పరామర్శించారు. గొంపల్లిలో గూడపాటి రమేష్, రైస్‌పేటలో చీమకుర్తి వీరభద్రం, దండుపేటలో కర్ల రాంబాబులను పరామర్శించిన ఆయన.. వారి కుటుంబాల్లో మృత్యువాత పడిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మనోధైర్యం కల్పించారు. కార్యాక్రమాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జర్నలిస్ట్ డే

జర్నలిస్ట్ డే వేడుకలను పలుచోట్ల శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు జర్నలిస్టులను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మెమొంటోలను అందజేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా జర్నలిస్టుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా ప్రసంశించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి వారి కృషిని కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్


పినపాక: జర్నలిస్టులను సన్మానించి జ్ఞాపిక అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు


బూర్గంపాడు: జర్నలిస్ట్ డే కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ జమలారెడ్డి


గుండాల: జర్నలిస్టులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు